# Exchange of list of prisoners between India and Pakistan

July 01, 2020

# భారత్ మరియు పాకిస్థాన్ మధ్య ఖైదీల జాబితా మార్పిడి

జూలై 01, 2020

భారత్, పాకిస్థాన్ నేడు ఏకకాలంలో న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లో దౌత్య మాధ్యమాల ద్వారా తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, జాలర్ల జాబితాను మార్చుకున్నాయి. 2008లో కుదిరిన ఒప్పందపు నిబంధనల్లో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి 1, జూలై 1న జాబితాలు మార్చుకోవాలన్న నియమావళికి అనుగుణంగా ఇది చోటుచేసుకుంది.

తమ కస్టడీలో ఉన్న 265 పాకిస్థాన్ పౌర ఖైదీలు, 97 మంది జాలర్ల జాబితాలను పాకిస్థాన్‌కు భారత్ అందజేసింది. అలాగే పాకిస్థాన్ తమ కస్టడీలో ఉన్న భారతీయులు లేదా భారతీయులుగా భావిస్తున్న 54 మంది పౌర ఖైదీలు, 270 మంది జాలర్ల జాబితాను అందజేసింది.

పాకిస్థాన్ కస్టడీలో ఉన్న పౌరఖైదీలు, అచూకీ దొరకని భారతీయ రక్షణ సిబ్బంది, జాలర్లు, వారి బోట్లను విడుదల చేసి వారిని త్వరగా స్వదేశానికి పంపించాలని ప్రభుత్వం కోరింది. ఈ క్రమంలో భారతీయ పౌరసత్వం నిర్ధారణ అయిన భారతీయ పౌరఖైదీలు 7గురు, 106 మంది భారతీయ జాలర్లను వెంటనే విడుదల చేసి స్వదేశానికి పంపించాలని పాకిస్థాన్‌ను భారత్ కోరింది. అలాగే పాకిస్థాన్ కస్టడీలో ఉన్న జాలర్లు, భారతీయులుగా

భావిస్తున్న 18 మంది భారతీయ పౌరఖైదీలకు తక్షణం కాన్సులర్ యాక్సెస్ కల్పించాలని పాకిస్థాన్‌కు తెలియజేసింది.

పాకిస్థాన్‌లోని వివిధ జైళ్లలో మగ్గుతున్న భారతీయు ఖైదీలుగా భావిస్తున్నవారి మానసిక పరిస్థితిని పరిశీలించేందుకు భారతీయ వైద్య నిపుణులకు సత్వరం వీసా మంజూరు చేసి వారు పాకిస్థాన్ సందర్శించేలా వెసులుబాటు కల్పించాలని పాకిస్థాన్‌ను ప్రభుత్వం కోరింది. అలాగే సంయుక్త న్యాయ కమిటీ పాకిస్థాన్ సందర్శించేందుకు, భారతీయ చేపల బోట్ల విడుదల, స్వదేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు సత్వరం 4గురు సభ్యుల బృందం కరాచీ సందర్శించేందుకు ఏర్పాటు చేయాలని కోరింది.

ఒకరి దేశంలో ఉన్న మరో దేశపు ఖైదీలు, జాలర్లు సహా మానవతకు సంబంధించిన వ్యవహారాలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించేందుకు భారత్ కట్టుబడి ఉంది. అలాగే, 88 మంది పాకిస్థాన్ ఖైదీలు సహా జాలర్లను స్వదేశానికి పంపించేందుకు, పెండింగ్‌లో ఉన్న వారి జాతీయతను త్వరగా నిర్ధారించాలని పాకిస్థాన్‌ను భారత్ కోరింది.

**న్యూఢిల్లీ**
**జూలై 01, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.